www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 23 డిసెంబర్ 2023
5
డాక్టర్ బిఆర్.అంబేద్కర్
కోనసీమ

ఉపాధి హామీ తనిఖీపై గ్రామ సభలు

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

కపిలేశ్వరపురం మండలంలోని నాగుల చెరువు, నిడసనమెట్ట, అచ్యుతాపురం, గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాల వద్ద శుక్రవారం ఉపాధి హామీ సామాజిక తనిఖీపై గ్రామ సభలు నిర్వహించారు. ఎపిఒ సిహెచ్.నాగ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల సర్పంచులు వాసంశెట్టి సత్యనారాయణ, పుట్టపూడి పవన్, రెడ్డి సుజాత అధ్యక్షతన జరిగిన ఉపాధిహామీ తనిఖీపై గ్రామసభల్లో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి డిఆర్‌పిలు గ్రామాల్లో జరిగిన ఉపాధి పనులపై సామాజిక తనిఖీపై సేకరించిన వివరాల పనులను సభల్లో చదివి వినిపించారు. ఉపాధి హామీ చట్టంలో జాబ్ కార్డు దారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పని చేయాలని ఎపిఒ వెంకటలక్ష్మి ఉపాధి కూలీలకు సూచించారు. ఆయా గ్రామాల కార్యదర్శులు చినబాబు, శివచక్రవర్తి, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనలు ప్రారంభం

ప్రజాశక్తి-రామచంద్రపురం

పట్టణంలోని కృత్తివెంటి పేర్రాజు పంతులు హైస్కూల్లో శుక్రవారం జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన టిఎల్ఎంలు అందరినీ ఆకట్టుకున్నాయి.

ప్రశ్నించేతత్వం పరిశోధనలకు పునాది : జెసి

అనంతరం డిఇఒ ఎం.కమలకుమారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్.నూపుర్ అజయ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వమే పరిశోధనలకు పునాది అవుతుందని అన్నారు. రోజువారి జీవితం ప్రతి ఒక్కరికి సైన్స్ తో ముడిపడి ఉందన్నారు. శాస్త్రీయ పరిశోధనలో సృజనాత్మకత దాగి ఉంటుందన్నారు. నూతన ఆవిష్కరణలు బాల శాస్త్రవేత్తలు నుంచే ప్రారంభమవుతాయన్నారు.

డిఇఒ కమలకుమారి మాట్లాడుతూ రెండు రోజుల పాటు ప్రదర్శనలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు జిల్లావ్యాప్తంగా 93 ప్రాజెక్టులను ప్రదర్శిస్తున్నామని అన్నారు జిల్లా సైన్స్ అధికారి గిరిజాల వెంకట సత్య సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ జిల్లాలో లేని విధంగా జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాల హెచ్ఎంలు, సైన్స్ ఉపాధ్యాయుల సహకారంతో విద్యా వైజ్ఞానిక ప్రదర్శన విజయవంతంగా నిర్వహిస్తున్నా మన్నారు. జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు వ్యక్తిగత, ఉపాధ్యాయ విభాగాల్లో ప్రాజెక్టులను రూపొందించి ప్రదర్శించారు. జెసి ప్రాజెక్టులనుతిలకించి విద్యార్థులను అడిగి వివరాలను తెలుసుకున్నారు. రామచంద్రపురం ఆర్‌డిఒ ఎస్.సుధా సాగర్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, అమలాపురం మున్సిపల్ ఛైర్‌పర్సన్ రెడ్డి నాగేంద్రమణి, రామచంద్రపురం ఎంపిపి అంబటిభవాని, కౌన్సిలర్లు అమ్మాజీ, కేతాసుజాత, నల్ల అంజమ్మ, రామచంద్రపురం ఉప విద్యాశాఖ అధికారి శ్రీపాద నరసింహ ఫణి, డిసిఇబి సెక్రెటరీ హనుమంతరావు, సమగ్ర శిక్ష సిఎంఒ బివివి.సుబ్రహ్మణ్యం, ఎఎంఒ పిల్లి రాంబాబు, మండలవిద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రపురం హైస్కూల్లో ఏర్పాటుచేసిన జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనలోటిఎల్ఎంలను తిలకిస్తున్న జిల్లా జెసి ఎస్.నూపుర్ అజయ్

ఎస్ఐ కొలువులకు ఎంపికైన వారికి సత్కారం

కాట్రేనికోన మండలం బలుసుతిప్పలో లోకేశ్వరి, కవితలకు సత్కారం

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో కాట్రేనికోన, ఉప్పలగుప్తం మండలాల నుంచి పలువురు ఎస్ఐ కొలువులు సాధించారు. ఈ సందర్భంగా వారిని నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు సత్కరించారు. వివరాలు ఇవి..

కాట్రేనికోన తిరుమాని లోకేశ్వరి, రామాది కవితలు ఎస్ఐ పోస్టులకు ఎంపికవ్వడం మత్స్యకారులకు, బలుసుతిప్ప గ్రామ ప్రజలకు ఎంతో గర్వకారణమని బ్రహ్మసమేత్యం సర్పంచ్ ఎం.ఏడుకొండలు పేర్కొన్నారు. తమ గ్రామానికి చెందిన యువతులు ఎస్ఐ పోస్టులకు ఎంపికవ్వడంపై శుక్రవారం బలుసుతిప్పలో స్థానికులు, నాయకులు, కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం వారికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఎన్నో అవాంతరాలను ఎదుర్కొని, కష్టాలకు ఎదురొడ్డి అంతిమ ఫలితాల్లో విజేతలుగా నిలిచిన వారిద్దరు ప్రతి ఒక్కరికీ ఆదర్శమన్నారు. చదువుకునే యువతకు అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో ఆదినారాయణ, ఇసుకపట్ల శ్రీనుబాబు, రాంబాబు, టి.తాతారావు, మీరయ్య, సంగాని చిన్ని, కామేష్, వెంకటేశ్వరరావు, ధనబాబు, వివిధ గ్రామాలకు చెందిన మత్స్యకారులు, కుటుంబసభ్యులు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం** గోపవరానికి చెందిన తళ్ల రమేష్ గురువారం వచ్చిన ఎస్ఐ పరీక్ష ఫలితాల్లో ఎస్ఐ ఉద్యోగానికి అర్హత సాధించాడు. ఈ సందర్భంగా శుక్రవారం గోపవరంలో ఎస్ఐ ఉద్యోగానికి ఎంపికైన రమేష్‌ను, అతని తల్లిదండ్రులు మణి,రాంబాబులను అమలాపురం నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు అభినందించారు. రమేష్ అతని తండ్రి రాంబాబులను రమణారావు దుశ్శాలువా కప్పి పూలమాలలతో సత్కరించారు. రమణారావు మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచన విధానంతో రమేష్ పేదరికం జయించి కష్టపడి చదివి ఎస్ఐ ఉద్యోగం సాధించడం అభినందనీయమనిఅన్నారు. రమేష్‌ను అభినందించిన వారిలో పంచాయతీ వార్డు సభ్యులు మధుర వెంకటేష్, వైసిపి నాయకులు కుంచే బాబులు, దొరబాబు, వెంకన్న, శ్రీను నేరేడుమిల్లి శ్రీను, పరమట రాజేష్ తదితరులు ఉన్నారు.

ఉప్పలగుప్తం మండలం గోపవరంలో రమేష్‌ను సత్కరిస్తున్న రమణారావు

ట్యాబ్‌లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-మామిడికుదురు(పి.గన్నవరం)

ఆధునిక విద్యా విధానం ద్వారా ట్యాబ్‌లను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవచ్చు పి.గన్నవరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు అన్నారు. పి.గన్నవరం మండలం గంటి పెదపూడి జిల్లా పరిషత్ హైస్కూల్ లో హెచ్ఎం ఎన్.ఎలిజబెత్ అధ్యక్షతన శుక్రవారం 8వ తరగతి విద్యార్థులకు బై జ్యూస్ కంటెంట్‌తో ఉన్న ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు పాల్గొని ట్యాబ్‌లను విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్థితి మంతుల పిల్లలకు దీటుగా పేదింటి పిల్లలు ప్రపంచంలోనే ది బెస్ట్ గా ఉండాలన్నదే సిఎం జగన్ ఆకాంక్ష అని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ దంగేటి సత్యనారాయణ, మంతెన రవిరాజు, స్టాలిన్, ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.

పి.గన్నవరం మండలం గంటి పెదపూడిలో విద్యార్థినిక ట్యాబ్ అందజేస్తున్న ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు

బాలుర హాస్టల్ ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి -ఉప్పలగుప్తం

భీమనపల్లి సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహాన్ని శుక్రవారం రాత్రి జెడ్‌పిటిసి సభ్యుడు గెడ్డం సంపద రావు, డిఎస్‌డబ్ల్యూఒ పి.జ్యోతిలక్ష్మి దేవిలు ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులకు వండిన ఆహారాన్ని రుచి చూసి సంతృప్తిని వ్యక్తం చేశారు. అలాగే వసతి గృహం లోని వసతులను పరిశీలించిన వారు విద్యార్థులతో మాట్లాడారు.(పభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని పట్టుదలతో చదివి ఉన్నతస్థాయికి చేరుకోవాలని సూచించారు.

భోజనశాలను పరిశీలిస్తున్న జెడ్‌పిటిసి సభ్యుడుసంపద రావు తదితరులు

మార్కెట్ కమిటీ యార్డ్ గొడౌన్ పరిశీలన

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

ఉప్పలగుప్తంలో నిర్మాణంలో ఉన్న మార్కెట్ కమిటీ యార్డ్ గొడౌన్‌ను ఎఎంసి ఛైర్మన్ దంగేటి డోలామణి, జెడ్‌పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు, సర్పంచ్‌ల సమాఖ్య మండల అధ్యక్షుడు కడిమి చిన్నవ రాజు, ఎఎంసి వైస్ ఛైర్మన్ బడుగు మేరీ కుమారి తదితరులు శనివారం పరిశీలించారు. రైతుల ప్రయోజనార్థం గత టిడిపి ప్రభుత్వంలో ఈ భవన నిర్మాణం చేపట్టగా గత కొన్నేళ్లుగా నిర్మాణ పనులు నిలిచి పోయాయి. ఎఎంసి ఛైర్మన్ డోలామణి మాట్లాడుతూ గొడౌన్ పనులు అసంపూర్తిగా ఉన్న విషయాన్ని మంత్రి పినిపే విశ్వరూప్ దష్టికి తీసుకు వెళ్లా మని, మార్కెటింగ్ కమిషనర్ రాహుల్ పాండేను కూడా కలిసి విషయం వివరించామన్నారు. త్వరలోనే అసంపూర్తిగా మిగిలిన గొడౌన్ నిర్మాణ పనులు ప్రారంభిస్తామన్నారు. డాక్టర్ వైఎస్ఆర్ హార్టికల్చర్ యూనివర్శిటీ బోర్డు సభ్యులు జిన్నూరి వెంకటేశ్వరరావు, ఎఎంసి డైరెక్టర్‌లు చప్పిడి దుర్గారావు, నిమ్మకాయల కోటేశ్వరరావు, కార్యదర్శి వాసంశెట్టి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పరిశీలిస్తున్న ఎ ఎంసి ఛైర్మన్, సభ్యులు

పెద్దకాపును సత్కరిస్తున్న ఎంఎల్ఎ జగ్గిరెడ్డి

వైసిపి రాష్ట్ర యూత్ కమిటీలో పెద్దకాపునకు స్థానం

ప్రజాశక్తి-ఆలమూరు

వైసిపి రాష్ట్ర యూత్ కమిటీ లో కోనసీమ జిల్లా నుంచి ఏకైక కార్యదర్శిగా మండలంలోని చొప్పెల్లకు చెందిన వైసిపి నేత దియ్యన పెద్దకాపుకు సముచిత స్థానం లభించింది. ఈ మేరకు శుక్రవారం ప్రభుత్వ విప్, ఎంఎల్ఎచిర్ల జగ్గిరెడ్డిని గోపాలపురం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా పెద్దకాపుకు ఎంఎల్ఎ జగ్గిరెడ్డి అభినందనలు తెలిపి సత్కరించారు. ఈ సందర్భంగా పెద్దకాపు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైసిపి రాష్ట్ర అధిష్టానం యూత్ కమిటీ అధ్యక్షునిగా బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి తో పాటుగా 64 మందితో కమిటీ ఏర్పాటు చేశారన్నారు. ఇందులో జిల్లా నుంచి నాకు కార్యదర్శిగా స్థానం లభించిందన్నారు. అధిష్టానం నా మీద ఉంచిన నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా పార్టీ అభివద్ధికి కషి చేస్తానన్నారు. వైసిపి ప్రభుత్వ సంక్షేమం ప్రజల దృష్టికి తీసుకొని వెళతానన్నారు. చొప్పెల్ల గ్రామాభివృద్ధికి స్థానిక నాయకులతో కలిసి కషి చేస్తానన్నారు. ఆయన వెంట యువ నేత వేపూరి స్వామి, తదితరులు ఉన్నారు.

కార్టూ'నిజం'



'సిట్టింగ్'లకు టిక్కెట్లు లేవట... 'ఫెట్టింగ్'లు పెట్టేవారికేనా ఉంది గురూ!!!

11వ రోజుకు అంగన్‌వాడీల సమ్మె

మండపేటలో రాస్తారోకోలో కె.కృష్ణవేణి తదితరులు

రామచంద్రపురంలో మద్దతు తెలుపుతున్న కారెం వెంకటేశ్వరరావు

ముమ్మిడివరంలో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

ప్రజాశక్తి-యంత్రాంగం

డిమాండ్ల సాధన కోసం అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మె శుక్రవారం నాటికి 11వ రోజుకు చేరింది. తమ డిమాండ్లను పరిష్కరించాలంటూ అంగన్‌వాడీలు రాస్తారోకోలు, మానవహారాలు నిర్వహించి నిరసన తెలిపారు. ప్రజాసంఘాల నాయకులు,అంగన్‌వాడీలకు మద్దతు తెలిపారు.

రామచంద్రపురం అంగన్‌వాడీ కార్యకర్తలు చేస్తున్న నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి 11 వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పట్టణంలో రాస్తారోకో నిర్వహించారు. ఆనంతరం మానవ హారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తమ న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలని, జీతాలు పెంచాలని, నినాదాలు చేశారు. ఆందోళన కార్య క్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు మాల్యాద్రి, సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరావు, జనసేన నాయకులు చిక్కాల దొరబాబు తదితరులు పాల్గొని ప్రసంగించారు. వెంటనే అంగన్‌వాడీవర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్య క్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి నూకలబలరాం, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు ఎం.దుర్గా, రామచంద్రపురం, కె.గంగవరం మండలాల పరిధిలోని అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు. **మండపేట** తమ డిమాండ్ల సాధనే లక్ష్యంగా స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదురుగా అంగన్‌వాడీలు కార్యకర్తలు చేపట్టిన సమ్మె శుక్రవారం నాటికి 11వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా అంగన్‌వాడీలు రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.కృష్ణవేణి మాట్లాడుతూ డిమాండ్ల సాధన కోసం అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు సమ్మె చేస్తుంటే అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు బద్దలు కొట్టడం దారుణమన్నారు. ప్రభుత్వ నిరంకురశ వైఖరికి తగిన మూల్యం తప్పక చెల్లించుకుంటుందన్నారు. ఎన్నికల హామీలలో భాగంగా తెలంగాణ కంటే ఎక్కువ వేతనం ఇస్తానన్న సిఎం జగన్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్నారు. ప్రభుత్వం దిగచ్చే వరకు సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశారు. అనంతరం మానవహారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండపేట ప్రాజెక్ట్ అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.బేబీ, ఆదిలక్ష్మి, సిహెచ్.రాణి, మంగాదేవి, జానకి, అనంత, దేవకి, దుర్గా, వజ్రం, కుమారి, నాగలక్ష్మి, కమల, సత్యవేణి, పద్మ, నూకరత్నం తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు** తహశీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్ వాడీకార్యకర్తలు చేస్తున్న సమ్మె శుక్రవారం 11వ రోజు కొనసాగింది. సమ్మె శిబిరం నుంచి సెంటర్ కు ర్యాలీ గా వెళ్లి మానవ హారంగా ఏర్పడి ధర్నా నిర్వహించారు. యుటిఎఫ్ సీనియర్ నాయకులు కుడిపూడి సత్యనారాయణ, అప్పన శ్రీరామకష్ణ, జాలెం సుబ్బారావు తదితరులు మద్దతు తెలిపారు. **అమలాపురం** ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న అంగన్‌వాడీల సమ్మెలో భాగంగా శుక్రవారం నాయకులు మాట్లాడుతూ అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలనీ కనీస వేతనం రూ.26 వేలు, గ్రాట్యూటీ వగైరాలు అమలు చేయాలని, ఎఫ్ ఆర్ఎస్ యాప్‌ను రద్దు చేసి, పని భారాలు తగ్గించాలని, మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా గుర్తించాలని, మెనూ ఛార్జీలు పెంచాలనీ, గ్యాసు సరఫరా చేయాలని, అద్దెలు చెల్లించాలని, నాణ్యమైన సరుకులు పక్కా తూనికలతో ప్రతి నెలా 5వ తేదీకి ముందే సెంటర్ కి చేర్చాలన్నారు. చేస్తున్న పోరాటాన్ని ప్రభుత్వం నిర్బంధంతో అనిచివేయడం అన్యాయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి తెలిసేలా మోకాళ్లపై నిలబడి అంగన్‌వాడీ కార్యకర్తలు, నాయకులు నిరసన ప్రదర్శన చేసి రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సమ్మె శిబిరంలో పి.అమూల్య, విజయ, రత్నకుమారి, మణిమాల, దైవకృప, బేబీ గంగారత్నం, ఐసిడిఎస్ ప్రాజెక్టుకు పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లు హెల్పర్లు పాల్గొన్నారు. **ముమ్మిడివరం** నగర పంచాయతీ పరిధిలోని స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఆవరణలో జరుగుతున్న నిరసనదీక్షల్లో భాగంగా శుక్రవారం అంగన్‌వాడీ వర్కర్లను సమస్యలు పరిష్కరించాలంటూ జాతీయ రహదారి 216 పై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వీరికి జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు జెవివి.సత్యనారాయణ సంఘీభావం తెలిపారు. సమస్యలు పరిష్కరించమని అంగన్‌వాడీలు నినాదాలు చేయడం ఆపాలని పోలీసులు వారించినా, నినాదాలు కొనసాగించడంతో పోలీసులు అంగన్‌వాడీలతో వాగ్వాదానికి దిగారు. ఈ సమ్మెకు ఎపిడిఎఫ్ జిల్లా అధ్యక్షుడు వై.వెంకట్‌రాజు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.విజయలక్ష్మి, ఎస్.దుర్గ మహేశ్వరి, జి.మంగాయమ్మ, జి.అనంతలక్ష్మి, ఆర్.అనంతలక్ష్మి, రమాదేవి, అరుణ, కనక దుర్గాలతోపాటు అంగన్‌వాడీలు పాల్గొన్నారు. **కొత్తపేట** కొత్తపేటలో అంగన్‌వాడీలు రాస్తారోకో చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నిరసన శిబిరం నుంచి పాత బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ గా వెళ్లి అక్కడ రాస్తారోకో నిర్వహించారు. అంగన్‌వాడీ యూనియన్ నాయకురాలు పి.వెంకటలక్ష్మి, కె.సూర్య కళ, ఇందిరా రాణి, సుశీల, నిర్మల, సత్యవేణి కష్ణవేణి, సుమతి సుశీల మాట్లాడారు.

మామిడికుదురులో మద్దతు తెలుపుతున్న యుటిఎఫ్ నాయకులు

అమలాపురంలో మోకాళ్లపై కూర్చొని అంగన్‌వాడీల నిరసన

కొత్తపేలో రాస్తారోకో చేసి నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

విద్యార్థినికి నగదు అందజేస్తున్న సర్పంచ్

జాతీయస్థాయి నెట్ బాల్ పోటీలకు విద్యార్థిని ఎంపిక

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మెర్లపాలెం జెడ్‌పి హైస్కూల్లో ఎనిమిదవ తరగతి చదువుతున్న చింతల అనూష జాతీయ స్థాయి నెట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం శ్రీహరి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ విజయవాడలో జరిగిన ఎస్‌జిఎఫ్ఐ రాష్ట్రస్థాయి పోటీల్లో అనూష ప్రతిభ కనపరచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైందన్నారు. జనవరి 3 నుంచి న్యూఢిల్లీలో జరిగే జాతీయ పోటీల్లో విద్యార్థిని పాల్గొంటుందన్నారు. ఈ సందర్భంగా అనూషను గ్రామస్థులు అభినందించారు. విద్యార్థినికి గ్రామ సర్పంచ్ మెర్ల రాము రూ.2 వేలు నగదు ప్రోత్సాహం అందించినట్లు వ్యాయామోపాధ్యాయుడు శ్రీకాకులపు శ్రీకాంత్ తెలిపారు.

ఎంఎల్ఎ రాపాకతో కానూరి దుర్గాప్రసన్నకుమార్

వైసిపి యువజన విభాగ జిల్లా కార్యదర్శిగా కానూరి

ప్రజాశక్తి-రాజోలు

వైసిపి యువజన విభాగం జిల్లా కార్యదర్శిగా మలికిపురం మండలానికి కానూరి దుర్గాప్రసన్నకుమార్(బాబీ) నియమితులయ్యారు. రాజోలు ఎంఎల్ఎ రాపాక వంప్రసాదరావు, కెఎస్ఎన్‌రాజులను శుక్రవారం బాబి కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. బాబీ మాట్లాడుతూ రానున్న సార్వ త్రిక ఎన్నికల్లో జగన్‌ను తిరిగి సిఎంను చేయడమే లక్ష్యంగా జిల్లా యువజనవిభాగం పని చేస్తుందన్నారు.

రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

ఉప్పలగుప్తం పంచాయతీ పెద్దూరు బిసి కాలనీలో జిజిఎంపి నిధులు రూ.5 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం స్థానిక సర్పంచ్, సర్పంచ్ ల సమాఖ్య మండల అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు ప్రారంభించారు. దశలవారీగా గ్రామంలో రోడ్డు ల నిర్మాణానికి కషి చేస్తానని సర్పంచ్ చిన్నవరాజు తెలిపారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ చీకట్ల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

'సివి.రామన్'లో క్రీడా పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం సర్ సివి.రామన్ స్కూల్లో ఆ స్కూల్ డైరెక్టర్ ఆర్.వేణుగోపాలరావు ఆధ్వర్యంలో ఆటలపోటీలు శుక్రవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి .ఈ పోటీలను అమలాపురం మున్సిపల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, అమలాపురం మున్సిపల్ వైస్ ఛైర్మన్ నాని రాజు, కౌన్సిలర్ దొంగ నాగ సుధారాణి జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలు ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ క్రీడలు శనివారం కూడా జరగనున్నాయని పోటీల్లో గెలుపొందిన వారికి మెమెంటోలు, ప్రశంసా పత్రాలు అందజేస్తామని పాఠశాల డైరెక్టర్ రవణం వేణు గోపాలరావు తెలిపారు. కార్యక్రమంలో అంబాజీపేట మాజీ జెడ్‌పిటిసి సభ్యుడు, ప్రస్తుత ఖోఖో ఫెడ్ ఛైర్మన్ అరిగెల బలరాంమూర్తి, స్కూల్ డైరెక్టర్ ఆర్.వేణుగోపాలరావు, సహస్ర ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ గౌసియా బేగం తదితరులు పాల్గొన్నారు.

సివిరామన్ పాఠశాల్లో జ్యోతి వెలిగించి క్రీడా పోటీలు ప్రారంభిస్తున్న వేణుగోపాలరావు తదితరులు

ఘనంగా రాంబాబు జయంతి

తొలుత సర్ సివి రామన్ వ్యవస్థాపకులు దివంగత రవణం రాంబాబు జయంతిని సర్ సివి.రామన్ స్కూల్ నందు శుక్రవారం ఘనంగా నిర్వహించారు పట్టణానికి చెందిన పిల్లి వందన మలేషియాలో జరిగిన అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సందర్భంగా సన్మానించారు. వందన కుటుంబ సభ్యులకు పాఠశాల తరపున ఏ సహాయం కావలసిన అందిస్తానని పాఠశాల డైరెక్టర్ రవణం వేణుగోపాలరావు హామీ ఇచ్చారు. రాంబాబు చిత్రపటానికి విద్యార్థులు, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు సిబ్బంది పూలమాలలు వేసి. నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనివాస్. కె.పెద్దిరాజు, సహస్ర ప్రిన్సిపల్ గౌసియా బేగం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

టీ తాగి వస్తానని చెప్పి బయటకు వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. వారి వివరాలు ప్రకారం మండలంలోని బొబ్బర్లంక గ్రామానికి చెందిన దేవర సూర్యనారాయణ ఈనెల 17 న టీ తాగి వస్తానని చెప్పి బయటకు వెళ్లి సాయంత్రం అయినప్పటికీ ఇంటికి తిరిగి రాలేదు. దీంతో చుట్టుపక్కల ప్రాంతాలు బంధువుల ఇంటివద్ద వెతికినప్పటికీ ఆచూకీ లభ్యం కాకపోవడంతో అతని భార్య కాంతమ్మ శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బివై.కిరణ్ కుమార్ తెలిపారు

విగ్రహ ధ్వంసం కేసులో జైలు

ప్రజాశక్తి-కాకినాడ

ఆంజనేయ స్వామి విగ్రహంపై పెట్రోల్ పోసి నిప్పంటించిన కేసులో ముద్దాయికి 18 నెలల జైలుశిక్ష విధిస్తూ కాకినాడ ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ కోర్ట్ న్యాయమూర్తి శుక్రవారం తీర్పు వెల్లడించారు. 2022 డిసెంబర్‌లో కాకినా అచ్యుతాపురం రైల్వేగేటు దగ్గర శ్రీకష్ణ మందిరానికి చేర్చి ఉన్న ఆంజనేయ స్వామి విగ్రహానికి పెట్రోల్ పోసి నిప్పంటించారు. ఆలయ ఇఒ ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేపట్టి కురాకుల శ్రీనివాసును అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారు. నేరం రుజువు కావడంతో అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కె.వెంకటేశ్వరరావు శిక్ష విధిస్తూ శుక్రవారం తీర్పునిచ్చారన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో రూ.30 లక్షల జరిమానాలు

ప్రజాశక్తి- తాళ్లరేవు

కోరంగి పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో భాగంగా 450 కేసులకు రూ.30 లక్షల జరిమానా వసూలు చేసి కోరంగి పోలీసులు రికార్డు సృష్టించారు. ఎస్ఐ రవికుమార్ తెలిపిన వివరాల మేరకు కోరంగి పోలీస్ స్టేషన్ పరిధిలో గత రెండు నెలల్లో 400 పైగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. ఇప్పటివరకు రూ.30 లక్షల జరిమానా వసూలు చేసినట్లు తెలిపారు. జాతీయ రహదారి 216 పోలీస్ స్టేషన్ పరిధిలో అటు యానాం నుంచి కాకినాడ వరకు వరకు తరచుగా ప్రమాదాల్లో అనేకమంది మృత్యువాత పడటంతో పాటు, ఎంతోమంది తీవ్ర గాయాలు పాలవుతున్నారు. కేంద్ర పాలిత ప్రాంతమైన యానాంలో మద్యం ధరలు తక్కువగా ఉండంతో జిల్లా నలుమూలల నుంచి మందుబాబులు యానాం వచ్చి మద్యం సేవిస్తుంటారు. అతిగా మద్యం సేవించి ఆ మద్యం మత్తులో వాహనాలు నడపడం కారణంగా అధిక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ కారణంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించాలన్న ఎస్‌పి ఆదేశాల మేరకు కోరంగి ఎస్ఐ రవికుమార్ నేతృత్వంలో రెండు నెలలుగా విస్తతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో 450 పైగా కేసులు నమోదయ్యాయి.

లంచం తీసుకుంటూ పట్టుబడ్డ విద్యుత్ ఇంజినీర్

ఎసిబికి చిక్కిన విద్యుత్ ఇంజినీర్

ప్రజాశక్తి-మండపేట

మండపేటకు చెందిన రైతుకు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ మంజూరు చేసేందుకు విద్యుత్ శాఖ సబ్ ఇంజనీరు దుర్గాప్రసాద్ రూ.70 వేలు లంచం తీసుకుంటూ శుక్రవారం ఎసిబి అధికారులకు పట్టుబడ్డారు. దీనికి సంబంధించిన విషయాలను ఎసిబి ఎఎస్‌పి సిహెచ్.సౌజన్య విలేకరులకు వివరించారు. కడియం మండలం దుళ్ల గ్రామానికి చెందిన రైతు ముళ్లపూడి శ్రీనివాస్, మండపేట పట్టణానికి చెందిన తన మామ రైతు గోపాలకృష్ణ, మరో రైతు రఘుల తరపున వ్యవసాయ విద్యుత్ కనెక్షను కోసం డిశంబరు 2వ తేదీన దరఖాస్తు చేసుకున్నారు. రెండు విద్యుత్ మోటర్లు ప్రాసెస్ చేసి మోటార్లు బిగించేందుకు రూ.61,292 ఖర్చవుతుందన్నారు. ఎస్టిమేషన్ ఇచ్చేందుకే రూ.70వేలు లంచం అడగడంతో రాజ మహేంద్రవరంల తమ ఎసిబి కార్యాలయాన్ని ఆశ్రయించినట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం 11 గంటల ప్రాంతంలో ఫిర్యాదు దారు శ్రీనివాస్ రూ.70వేలు లంచం ఇవ్వగా వెంటనే దాడి నిర్వహించి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సబ్ ఇంజనీరు దుర్గాప్రసాద్ ఏడాదిన్నర క్రితం పిఠాపురం మన్సిపాలిటిలో లైన్‌మెన్‌గా పనిచేసి పదోన్నతిపై వచ్చినట్లు తెలిపారు. ఈదాడిలో ఎసిబి ఎఎస్‌పి సౌజన్య, సిఐలు డి.వాసుకృష్ణ, ఎడి.శ్రీనివాసరావు, వైసతీష్, ఎస్ఐ విల్సన్ పాల్గొన్నారు.

5 నుంచి మనో విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి-కాకినాడ

జనవరి 5, 6, 7 తేదీల్లో రాజమహేంద్రవరంలో 2వ అంతర్జాతీయ తెలుగు మహాసభల్లో తెలుగు భాషా మనోవిజ్ఞాన సదస్సు నిర్వహిస్తున్నట్టు సదస్సు అదనపు సంచాలకులు డాక్టర్ వింజరపు జనార్థనం ఒక ఒక ప్రకటనలో తెలిపారు. మనో వైజ్ఞానికులు తమ పరిశోధనా పత్రాలను ఈ నెల 24లోపు 8374232579 నెంబర్‌క వాట్సాప్ ద్వారా పంపించాలని సూచించారు. ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షుడు గజల్ శ్రీనివాస్ సారధ్యంలో నిర్వహిస్తున్న సదస్సుకు మనో వైజ్ఞానికులు అందరూ హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు.

వైసిపి ప్రధాన కార్యదర్శిగా రత్నకుమారి

ప్రజాశక్తి- తాళ్లరేవు

వైసిపి అంబేద్కర్ కోనసీమ జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా కోరంగి ఎంపిటిసి పోతుల రత్నకుమారి నియమితులయ్యారు. పార్టీ ఆవిర్భావం నుంచి క్రియాశీలక కార్యకర్తగా పని చేస్తున్న తనను ఎంఎల్‌ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ గుర్తించి నియమించడంపై ఆమె కృతజ్ఞత తెలిపారు. సిఎం జగన్, జిల్లా అధ్యక్షులు బాల ముని కుమారికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

కొత్తపేటలోని విద్యాబాల మందిర్‌లో నిర్వహించిన రామానుజన్ జయంతిలో పాల్గొన్న విద్యార్థులు, స్కూల్ కరస్పాండెంట్ అనురాధ

అంబాజీపేట మండలం తొండవరం హైస్కూల్లో రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో పాఠశాలల్లో జాతీయ గణిత దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రఖ్యాత గణిత శాస్త్ర వేత్త, గణిశాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గణిత దినోత్సవం సందర్భంగా పాఠశాలల్లో క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విద్యార్థులు రూపొందించిన టిఎల్ఎం అందరిన్నీ ఆకట్టుకున్నాయి.

మండపేట మండలంలోని వెలగతోడు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో జాతీయ గణిత దినోత్సవం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు వేసిన గణిత రంగవల్లులు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థులు గణితంలో పాటలు, నత్యాలు, నాటికలు, సాంస్కతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. గణితంలో నిర్వహించిన క్విజ్, వ్యాసరచన, డ్రాయింగ్, ముగ్గుల పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం లక్ష్మీనారాయణ, ఇంచార్జ ప్రధానోపాధ్యాయులు ఎస్. శ్రీనివాసరావు, చోడే కష్ణమూర్తి, ఉంగరాల వీరభద్రరావు, సఫిర్, ఆలీ, జనార్ధన్, ఖాన్, ఆనంద్, రత్నకుమారీలు పాల్గొన్నారు. **మామిడికుదురు** ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని మామిడికుదురు దీప్తి డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో శుక్రవారం జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తొలిత రామానుజన్ చిత్రపటానికి విద్యార్థులు, అధ్యాపకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. దీప్తి విద్యా సంస్థలు ఛైర్మన్ డివివి.సత్యనారాయణ మాట్లాడుతూ గణిత శాస్త్ర గొప్పదనాన్ని వివరించారు. ఆయనతో పాటుగా డిగ్రీ, జూనియర్ కళాశాలల గణిత శాస్త్ర విభాగాధిపతులు వాసంశెట్టి నాగరాజు, అడబాల ఈశ్వరరావు మాట్లాడుతూ మానవాళి అభివద్ధికి గణితశాస్త్రం ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించడం గణిత శాస్త్ర వేడుక వెనుక ప్రధాన లక్ష్యమన్నారు. దేశంలోని యువతరంలో గణితాన్ని నేర్చుకోవడం పట్ల సానుకూల దక్పథాన్ని ప్రేరేపించడానికి, ఉత్సాహపరిచేందుకు, పెంపొందించడానికి ఇలాంటి దినోత్సవాలు నేటి విద్యార్థులు చేయాలని సూచించారు. **అమలాపురం రూరల్** శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా శుక్రవారం అమలాపురం మండలం పాలగుమ్మి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల లో మాథ్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మ్యాథ్స్ డే అక్షరాల్లో ఒదిగి అబ్బురపరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుంట్రు వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **అంబాజీపేట** గణితశాస్త్రానికి శ్రీనివాస రామానుజన్ చేసిన సేవలను విద్యార్థుల ఆదర్శంగా తీసుకోవాలని అంబాజీపేట, తొండవరం హెచ్ఎం లు కె. సాయిరాం, పివి.కేశవాచార్యులు అన్నారు. అంబాజీపేట, తొండవరం హైస్కూల్లో శుక్రవారం రామానుజన్ 136వ జయంతిని గణిత దినోత్సవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గణితంలో రామానుజన్ సేవలను హెచ్ఎం విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల చేత 1729 అంకెకనిపించే విధంగా మానవహారం వేయించారు. ఈసందర్భంగా విద్యార్థులకు గణిత ప్రాధాన్యతపై వ్యాసరచన, రామానుజన్ సేవలు, వ్యకృత్వ పోటీలు, గణితంపై క్విజ్ పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందించారు. మ్యాథ్స్ గుర్తులను ముగ్గులతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో గణిత శాస్త్ర ఉపాధ్యాయులు బి.వెంక టేశ్వరరావు, ఎస్ విఆర్ఎస్.శర్మ, సిహెచ్.ఫణి కుమార్, ఎం.సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు. ఐ.అరుణ్ కుమార్, పి. రాంబాబు, బి.రామాంజనేయరావు, ఎం.చంద్రరావు, ఎ.వెంకట అప్పారావు, పి.త్రిమూర్తులు, గంటే శ్రీనివాస్,ఎం. వెంకటేశ్వరరావు, పి.సూర్య నారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు. **ఐ.పోలవరం** జి.వేమవరం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో జి .వేమవరం పాఠశాల నందు రామానుజన్ జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. హైస్కూల్ హెచ్ఎం సలాది వెంకటనారాయణ విద్యార్థులతో 1729 సంఖ్యను ప్రదర్శింపజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **కొత్తపేట** విద్యా బాల మందిర్ హైస్కూల్లో రామానుజన్ జయంతి నిర్వహిచారు. కరస్పాండెంట్ ఆర్.అనురాధ, ప్రధాన ఉపాధ్యాయులు నూకపేయి శివరత్నం ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఐ.పోలవరం మండలం జి.వేమవరం పరిధిలోని జెడ్‌పి పాఠశాల్లో 1729 సంఖ్యగా కూర్చొన విద్యార్థులు

మామిడికుదురులోని దీప్తి విద్యాసంస్థలో రామానుజన్ జయంతి

అమలాపురం మండలం పాలగుమ్మి జెడ్‌పి పాఠశాల్లో మాథ్స్ డే అక్షరాల్లో కూర్చొన విద్యార్థులు

మండపేట మండలం వెలగతోడు జెడ్‌పి పాఠశాల్లో

ఎంపీల సస్పెన్షన్‌పై ఇండియా కూటమి నిరసన

ప్రజాశక్తి-అమలాపురం

స్థానిక గడియార స్తంభం సెంటర్ లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కామన ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో పార్లమెంట్లో పొగమంచు బాంబులు వేసిన అగంతుకులపై న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ, ఇండియా కూటమి పక్ష పార్టీలు ఎంపీలను పార్లమెంట్ను అన్యాయంగా సస్పెండ్ చేయటానికి నిరసిస్తూ కాంగ్రెస్, వామపక్షాలతో శుక్రవారం ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కామన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ఇంత నిరంకుశత్వంగా వ్యవహరించడం సరి కాదన్నారు. ఇండియా కూటమికి చెందిన 150 మంది ఎంపీలను అక్రమంగా సస్పెండ్ చేసి నల్ల చట్టాలను ఆమోదించటం చాలా సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. పార్లమెంట్లో జరిగిన ఘటనకు సంబంధించిన విచారణ చేసి నిజాలు నిగ్గు తేల్చమంటే కేంద్ర ప్రభుత్వం ఎందుకు ముందుకు రావటం లేదని నిలదీశారు. మాట్లాడుతూ పార్లమెంట్లో ప్రవేశించిన ఇద్దరు వ్యక్తులు బిజెపి ఎంపీ ఇచ్చిన పాస్ తోనే వచ్చారని విచారణ చేస్తే అసలు వాస్తవాలు విషయాలు వెలుగులోకి వస్తాయని డిమాండ్ చేశారు .150 మంది ఎంపీలు ఈ విషయంపై విచారణ చేయాలని డిమాండ్ చేస్తుంటే వారిని సస్పెండ్ చేసి నలచట్టాలను ఆమోదింప చేసుకోవడం ప్రజాస్వామ్యానికి తీరని ద్రోహం చేయటమే అన్నారు. తక్షణం సస్పెన్షన్ ఎత్తివేయటంతో పాటు అందరి సమక్షంలో మళ్లీ చట్టాలపై బిల్లులు ప్రవేశపెట్టి చర్చించిన తర్వాతనే ఆమోదించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మోడీ ప్రభుత్వానికి వత్తాసు పలుకుతున్న వైసిపి టిడిపి జనసేన పార్టీల వైఖరిని కూడా ప్రజలందరూ గమనించాలని కోరారు .మోడీ ప్రభుత్వం నిరంకుశ విధానాలకు నిరసిస్తూ అమలాపురం సెంటర్లో కాంగ్రెస్ పార్టీ వామపక్షాలు లతో నిరసన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నేత సత్తిబాబు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వంటెద్దు బాబి, పిసిసి ఉపాధ్యక్షులు ముషిణి రామకష్ణారావు ,ప్రధాన కార్యదర్శి అయితా బత్తుల సుభాషిని, ఎం. ఆరిఫ్, మాచవరపు శివన్నారాయణ, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కుడిపూడి శ్రీను, గెడ్డం సురేష్ బాబు, మండల అధ్యక్షులు నెల్లి వెంకటరమణ, అప్పన శ్రీరామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

అమలాపురంలో నిరసన తెలుపుతున్న ఇండియా కూటమి సభ్యులు

పివి.రావు ఆశయసాధనకు కృషి

ప్రజాశక్తి-యంత్రాంగం

మాలమహానాడు వ్యవ స్థాపకులు పివి.రావు వర్ధంతిని శుక్రవారం జిల్లాలో పలుచోట్ల ఎస్‌సి నాయకులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పివి.రావు ఆశయసాధనకు కృషి చేయాలని ఎస్‌సి నాయకులు అన్నారు.

అమలాపురం(అల్లవరం) పివి.రావు వర్ధంతి సందర్భంగా దేవగుప్తం గ్రామంలో ఆయన స్వగహం వద్ద కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దల సమక్షం లో పివి.రావు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో దేవగుప్తం సర్పంచ్ సాధనల వెంకటరావు, పివి.రావు సోదరుడు పోతుల నాగరాజు, ఎంపిటిసి సభ్యుడు ముత్తాబత్తుల రాంబాబు, కుడుపూడి అప్పారావు, బళ్ల అబ్బాయి, పెచ్చెటి వెంకటేశ్వరరావు, అభిమనులు పాల్గొన్నారు. **ఐ.పోలవరం** పాతఇంజరం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న యానాం –ఎదుర్లంక వారధి సమీపంలో అంబేద్కర్ విగ్రహం వద్ద దివంగత పివి.రావు వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఎస్‌సి నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎస్‌సి నాయకులు మాట్లాడుతూ పి.వి.రావు ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతామన్నారు. కార్యక్రమంలో మాలమహానాడు జిల్లా కార్యదర్శి రేవు శ్రీను, మోర్త రాఘవులు, తాళ్లూరి ప్రసాద్, పండు మురళి, అప్పలస్వామి, వడ్డి రాము, కావూరి క్రాంతి కిరణ్, జనిపల్లి రాజు పాల్గొన్నారు. **ముమ్మిడివరం** అనాతవరం పంచాయతీ సమీపంలో ఉన్న పివి రావు ఘాట్ అవరణలో మాల మహానాడు ఆధ్వర్యంలో పివి.రావు వర్ధంతి నిర్వహించారు. అనాతవరం సర్పంచ్ మిమ్మితి చిరంజీవి పాల్గొని పివి.రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులులర్పించారు. కార్యక్రమంలో పెట్టా ఈశ్వర్, దత్తు, పెయ్యిల వెంకట రమణ, నిమ్మన వెంకటేశ్వర రావు, ముత్తాబత్తుల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఐ.పోలవరం మండలం పాత ఇంజరం పరిధిలో యానాం-ఎదుర్లంక వారధి సమీపంలో పివి.రావు వర్ధంతిలో పాల్గొన్న నాయకులు

పోటీల్లో విజేతలకు సర్టిఫికెట్ల పంపిణీ

ప్రజాశక్తి - పెద్దాపురం

వియోగదారుల దినోత్సవం సందర్భంగా పాఠశాలల్లో నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు శుక్రవారం సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. వడ్లమూరులోని జిల్లా పరిషత్ పాఠశాలలో హెచ్ఎం వి.గిరిబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వినియోగదారుల సంఘం అధ్యక్షుడు భళ్లమూడి సూర్యనారాయణ మూర్తి విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. అనంతరం వినియోగదారుల పత్రంపై ప్రమాణం చేయించారు. టి.కృష్ణవేణి, యు.సంధ్యారాణి, జివి.రమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యంతో పాటు వ్యక్తిగత ఆరోగ్యం

ప్రజాశక్తి-కాకినాడ

పారిశుధ్య కార్మికులు ప్రజారోగ్య పరిరక్షణతోపాటు వ్యక్తిగత ఆరోగ్యంపైనా శ్రద్ధ తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్ నాగనరసింహారావు సూచించారు. కార్పొరేషన్ కార్యాలయంలో శుక్రవారం ప్రజారోగ్య విభాగంతో సమీక్షించారు. నగరపాలక సంస్థ ఆరోగ్యాధికారి డాక్టర్ పృథ్వీచరణ్, మేనేజర్ కర్రి సత్యనారాయణ, శానిటరీ సూపర్‌వైజర్లు, ఇన్స్‌పెక్టర్లు, వర్కర్స్‌యూనియన్ ప్రతినిధులు, నగరంలోని 14 సర్కిల్స్ నుంచి కార్మికులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న సుమారు వెయ్యి మంది పారిశుధ్య కార్మికులకు సంబంధించి పిఎఫ్, ఇఎస్ఐ, సరెండర్ లీవ్ వంటి ప్రయోజనాలు, కారుణ్య నియామకాలు, ఆరోగ్య బీమా తదితర అన్ని అంశాలను పరిష్కరించేందుకు సంసిద్ధంగా ఉన్నామన్నారు. మెరుగైన పారిశుధ్య నిర్వహణ ద్వారా ప్రజారోగ్య పరిరక్షణలో కార్మికుల పాత్ర అత్యంత కీలకమన్నారు. ఈ విషయంలో ఏ మాత్రం అలసత్వం వహించకుండా మరింత సమర్థవంతంగా పనిచేయాలన్నారు. తరచూ వీరికి ప్రత్యేక ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సమావేశంలో డిఇ లోవరాజు, శానిటరీ సూపర్‌వైజర్లు జిలానీ, రాంబాబు, కార్మిక ప్రతినిధులు పలివెల వీరబాబు, తోకల ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రతినెలా మెప్మా అర్బన్ మార్కెట్

ప్రజాశక్తి-పిఠాపురం

ప్రతినెల మెప్మా అర్బన్ మార్కెట్ నిర్వహిస్తామని సిటీ మిషన్ మేనేజర్ కె.వెంకట లక్ష్మి తెలిపారు. మెప్మా, పురపాలక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం అర్బన్ మార్కెట్ నిర్వహించారు. వెంకట లక్ష్మి మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులు తయారు చేసిన ఆహార ఉత్పత్తులు, సబ్బులు, సెంట్లు, ఫినాయిల్, వస్త్రాలు, వన్ గ్రామ్ గోల్డ్ వస్తువులు, మట్టి బొమ్మలు, డెకరేషన్ సామాన్లు తదితర ఉత్పత్తులు స్టాల్స్ ఏర్పాటు చేసి కొనుగోలుదారులకు విక్రయించడంతో పాటు ప్రదర్శన కూడా ప్రతి నెలా ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మోహన్ కుమార్ పాల్గొన్నారు.

సహజ దంతాలను కాపాడుకోవాలి

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

మనం తీసుకునే ఆహారం జీర్ణం కావాలంటే సహజ దంతాలను కాపాడుకోవాలని ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ సువర్ణ రాజు పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్‌లో బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యాన నిర్వహించిన ఆరోగ్య అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సహజ దంతాలను కాపాడుకోవాలంటే ప్రతిరోజు రెండుసార్లు ఉదయం, రాత్రి పడుకోబోయే ముందు బ్రష్ చేయాలన్నారు. బ్రష్ కూడా నాలుగు నిమిషాలు తక్కువ కాకుండా చేయాలన్నారు.

యానాం వార్తలు

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - యానాం

స్థానిక ఫెర్రీ రోడ్‌లోని ఉమా ఎడ్యుకేషనల్ అండ్ టెక్నికల్ సొసైటీ, మానసిక దివ్యాంగుల ప్రత్యేక పాఠశాలలో శుక్రవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాస్టర్ జగదీష్ ముఖ్యఅతిథిగా పాల్గొని పిల్లలకు, సిబ్బందికి క్రీస్తు సందేశాన్ని వివరించారు. పాఠశాల ఇన్‌ఛార్జి కె.శ్రీనివాస్ మాట్లాడారు. అనంతరం పిల్లల సమక్షంలో ముఖ్య అతిథి జగదీష్ ఆధ్వర్యంలో క్రిస్మస్ కేక్ కట్ చేసారు. ఈ కార్యక్రమంలో సుశీల, మహేశ్వరి, ఉదయకుమారి పాల్గొన్నారు.

25న వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర

ప్రజాశక్తి - యానాం

ఈ నెల 25న రెండో విడతగా వికసిత్ భారత్ సంకల్పయాత్ర ప్రారంభిస్తున్నట్లు ఆర్ఎఒ మునిస్వామి తెలిపారు. కేంద్ర సంక్షేమ పథకాలను ప్రచారం చేసేందుకు దేశవ్యాప్తంగా ఈ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారన్నారు. రెండోసారి యానాంలో ప్రచారం చేసేందుకు ఆయా శాఖల అధికారులతో శుక్రవారం ఆర్ఎఒ సమావేశం ఏర్పాటు చేశారు. యాత్రకు సంబంధించి అధికారులు చేపట్టవలసిన ఏర్పాట్లపై వివరించారు.

రీజెన్సీ పాఠశాలలో గణిత దినోత్సవం

ప్రజాశక్తి - యానాం

గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా స్థానిక మెట్టకూరు రీజెన్సీ పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాల హెచ్ఎం టివిఎస్ఎస్‌వి.ప్రసాదరావు రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు గణిత నమూనాలను ప్రదర్శించి గణిత శాస్త్ర ప్రాధాన్యతను తెలియజేశారు. అనంతరం గణిత క్విజ్ పోటీల నిర్వహించి ప్రధానోపాధ్యాయులు ప్రసాదరావు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జి చెక్కల వీరభద్రం, ఉపాధ్యాయులు వి.నాగేంద్ర కుమార్, బి.నాగి నూకిరెడ్డి, భాస్కరమణి, జి.పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

మితాహారంతో ఆరోగ్యం

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

రోజూ క్రమబద్ధంగా వ్యాయామం, ఉపవాసాలు చేస్తూ మితాహారం తీసుకుంటే ఆరోగ్యంగా జీవించవచ్చని ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధి జి.కృష్ణమోహన్ పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్ బోటు క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆకలి ఉన్నా లేకపోయినా అదేపనిగా ఏదో ఒకటి తింటూ ఉంటే అజీర్తితో పాటు ఆందోళన కలుగుతుందన్నారు. ఏకాగ్రత కూడా లోపిస్తుందన్నారు. మన పొట్టలో లక్షల సంఖ్యలో బ్యాక్టీరియా, వైరస్, ఫంగస్ లాంటి సూక్ష్మజీవులు ఉంటాయని అన్నారు. కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు తీసుకుంటే మంచి బ్యాక్టీరియా వద్ధి చెంది రోగ నిరోధక శక్తిని పెంచుతుందన్నారు. మానసిక ఒత్తిడితో పాటు స్థూలకాయాన్ని నియంత్రించ వచ్చన్నారు. మంచి బ్యాక్టీరియా కోసం మజ్జిగ, పెరుగు, అరటి, యాపిల్ వంటివి తీసుకోవాలన్నారు. పురుగుమందు చల్లిన ఆహార పదార్థాలను, మద్యం ఎక్కువగా తీసుకుంటే మంచి బ్యాక్టీరియా చనిపోతుందని కృష్ణమోహన్ తెలిపారు.

చంద్రబాబుకు అంతా అండగా నిలవాలి

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

టిడిపి అధినేతకు చంద్రబాబుకు అందరూ అండగా నిలవాలని మాజీ ఎంఎల్ఎ పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి దంపతులు కోరారు. స్థానిక వలసపాకలులో క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. యువగళం పాదయాత్రను విజయవంతం చేసిన నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. తాము ఇప్పటి వరకు నియోజకవర్గంలో ఇంటింటికి మీ అనంతలక్ష్మి, మీ గ్రామానికి మీ అనంతలక్ష్మి, వస్తున్నా మీ ఆడపడుచుగా మీ ఇంటికి, బాదుడే బాదుడు, భవిష్యత్తుకు బాబు ష్యూరిటీ కార్యక్రమాలతో ప్రజలతో మమేకమయ్యామని చెప్పారు. మళ్లీ మనమందరం కలవాలి.. చంద్రన్నకు అండగా నిలవాలి అనే కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి వెళ్లనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడుకొండలు, కాలా శ్రీను, బొజ్జ భవాని సాంబశివరావు, పలివెల గాయత్రి, మేడిశెట్టి ఏసు తదితరులు పాల్గొన్నారు.

రాక్ సిరామిక్స్‌లో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి- సామర్లకోట రూరల్

రాక్ సిరామిక్స్ పరిశ్రమలో రెండు రోజులు పాటు నిర్వహించే రక్తదాన శిబిరాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ అసోసియేషన్ నిర్వహించే ఈ శిబిరాన్ని సేల్స్ సహాయ ఉపాధ్యక్షులు కల్లోల్ కుమార్ ఘోష్ ప్రారంభించారు. ఈ శిబిరంలో 300 మంది ఉద్యోగులు రక్తదానం చేశారు. ఈ శిబిరంలో హెడ్ హెచ్ఆర్, అడ్మిన్ టి.నీరజ్ కుమార్, జనరల్ మేనేజర్ సప్లై చైన్ మానెజ్మెంట్ రాజేందర్ సింగ్ మాన్, టైల్స్ హెడ్ వినోద పైక వాసుదేవ, శానిటరీ వేర్ హెడ్ పి.శివ రాఘవ రావు, ఇహెచ్ఎస్ మేనేజర్ బాలాజీ, పిఆర్ మేనేజర్ విజిఎస్.కుమార్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ వైడి.రామారావు, డాక్టర్ పరాశర్ పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Known to all that applicant Dangudubiyyam Dharmaraju, S/o.Narasimha Murthy and Co-Applicants Dangudubiyyam Sridevi and Dangudubiyyam Neeharika have been sanctioned a Construction of Commercial Loan by Repco Home Finance ltd., Kakinada Branch. Property Located at All that the Piece and Parcel of immovable property admeasuring an extent of 514.91 sq yards site therein Under Construction RCC Stilt, Ground and First Floor building situated in S.No.119-11 of Sunkarapalem Village, Sunkarapalem Village Gram Panchayat, Tallarevu Mandal, and Tallarevu Sub Registrar, Kakinada District, State of Andhra Pradesh measured as under: **East :** 37'.2" NH 216 Road, **West:** 43'.3" Site belongs to Dangudubiyyam Niharika, **North :** 113'.7" Joint Way, **South:** 116'.0" Land belongs to Sunkara Kasi Eswaraprasad. Within the above boundaries extent of 514.91 square yards site therein Under Construction RCC Stilt, Ground and First Floor building with all kinds of easementary rights. is in favor of Dangudubiyyam Dharmaraju and Dangudubiyyam Sridevi proposed to mortgage the same in favour of Repco Home Finance ltd., Kakinada Branch to avail Construction of Commercial Loan of **Rs.40,21,240/-** anybody having intrest or claims over the property shall intimate to us with in 7 days from the date of this publication inwriting.

Sunkavilli Dorababu
Panel Advocate in Repco Home Finance ltd.,
Office : D.No:2-17D-6, Venkat Nagar, Kakinada.
Cell:9848369224

మహారాజశ్రీ కాకినాడ 1వ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
I.P. No. 16/2019
Between :
1) పినపోతు గంగరాజు
2) పినపోతు శివశంకర్ ...పిటీషనర్లు
మరియు
చెక్కా భూలోకమ్మ మరియు 15 ఇతర్లు
..రెస్పాండెంట్లు
R13 : పెమ్మాడి సత్యవతి, W/o. నాగరాజు, డో.నెం. 44-17-47, నాగరాజు వీధి, పప్పుల మిల్లు దగ్గర, జగన్నాథపురం, కాకినాడ. ...13వ రెస్పాండెంట్

పై నెంబరు దావాలో పిటీషనర్స్ వారిని Insolventగా డిక్లేర్ చేయ్యమని దాఖలు చేసిన దావాలో మీకు ఎన్నిసార్లు కోర్టువారు నోటీసులు పంపించినప్పటికీ మీరు తీసుకునియుండలేదు. కావున మీ హాజరు నిమిత్తం **ది. 11-01-2024వ తేదీకి** వాయిదా వేసియున్నారు. ఆ రోజు **ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు స్వయంగా గానీ, ప్లీడరు గారి ద్వారా కానీ హాజరయ్యి మీకు ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవచ్చును. లేని యెడల ఏమీ లేవని భావించి మీ పరోక్షమున తీర్మానించెదరు.

అద్దేపల్లి మురళీధర్
పిటీషనర్ తరపు అడ్వకేట్
ప్రతాప్ నగర్, కాకినాడ
కాకినాడ.
ది.22-12-2023
సెల్: **9849170270**